ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

సృజన క్రాంతి/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే, ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. పలువురు మాజీ ఎమ్మెల్యేకు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఐలయ్య, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం
అధికారులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం

సృజన క్రాంతి/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి ఫ్లైఓవర్, బాచుపల్లి – బౌరంపేట్, బహదూర్ పల్లి – కొంపల్లి రోడ్డు విస్తరణ పనులపై హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3.97 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసి నేటికీ పూర్తి కానీ బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి మల్లంపేట వరకు రూ.1.64 కోట్ల రూపాయలతో 1.20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను, మల్లంపేట్ నుంచి బౌరంపేట వరకు రూ.2.07 కోట్ల తో సుమారు 4.80 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు, గండి మైసమ్మ నుంచి బహదూర్ పల్లి వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్, కరెంటు పోల్ షిఫ్టింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దీంతో పాటు మియాపూర్ నుంచి గండి మైసమ్మ వరకు 13.3 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా 1.50 కిలోమీటర్లు, కొంపల్లి – బహదూర్ పల్లి 7 కిలోమీటర్ల మార్గంలో సుమారు రూ.5.74 కోట్లతో చేపట్టనున్న రోడ్డు వేస్తున్న పనుల్లో గల 2.8 కిలోమీటర్ల అటవీ శాఖ భూములకు అనుమతి తీసుకోని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసుఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో పేదల స్థలం కబ్జా...
స్థలాన్ని రక్షించాలని వేడుకుంటున్న బాధితుడు

సృజన క్రాంతి/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్ లో పేదల స్థలాన్ని దోచుకునేందుకు ఓ ముఠా తిష్ట వేసింది. ఇంటి ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలం కన్ను పడటంతో సదరు భూ మాఫియా గ్యాంగ్ దానిపై కన్నేసి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారని బాధితుడు వాపోతున్నాడు. పూర్తి వివరాల్లోకెళ్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్ 1973 నుండి. గ్రామ కంఠం ద్వారా నలుగురు అన్నదమ్ములు గ్రామపంచాయతీ నుండి స్థలాన్ని పొందారు. అక్కడే పక్కన కొంత స్థలంలో గృహాన్ని ఏర్పాటు చేసుకుని అందులో బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖాళీగా కనబడుతున్న అట్టి స్థలంపై కన్నేసిన బడా బాబులు స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు రౌడీ మూకలను, కబ్జాదారులను అందులోకి ఉసిగొల్పి స్థలం మాదంటూ జులుం చూపిస్తూ రాత్రికి రాత్రే నిర్మాణాలు చేసేందుకు స్కెచ్ వేసి ఏకంగా ఒక రూమును నిర్మించారు. ఇదేంటని ప్రశ్నించిన స్థలం యజమానిని బెదిరిస్తూ భయ బ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ కబ్జా వ్యవహారమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సదరు స్టేషన్ అధికారి కబ్జాదారులకు వంతు పాడుతూ, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును తీసుకోకుండా తాత్సారం చేస్తున్నాడని స్థలం యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటు పోలీసులు, అటు రెవెన్యూ అధికారులు గానీ తాతల కాలం నుండి గ్రామ కంఠం కిస్తులు కడుతూ వస్తున్న తర తరాల ఇళ్ల జాగను, అధికార పార్టీలో ఉన్న కొందరు నేతల పేర్లను వాడుతూ వారిని అడ్డం పెట్టుకొని కొందరు కబ్జాదారులకు, పోలీసులు రెవెన్యూ అధికారులు వంత పాడుతూ మా ఆర్థనాదాల్ని పట్టించుకోవడం లేదని బాధితుడు కన్నీరు మున్నీరవుతున్నాడు. ఈవిషయమై ముఖ్యమంత్రి చొరవ చూపాలని, ఎన్నో ఏళ్లుగా స్థలానికి సిస్తు కడుతూ వస్తున్న గ్రామ కంఠం స్థలాన్ని తనకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పాత్రికేయుల సమావేశంలో వేడుకుంటున్నాడు.

దైవచింతనతో మానసిక ప్రశాంత
ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

సృజన క్రాంతి/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ బోనాల పండుగ జాతరలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దుల బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం, వీరాస్వామి, నాగార్జున, రామ్ బాబు, పాక్స్ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చేందర్, అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన యువత బాధ్యత
సీపీ తరుణ్ జోషి
ప్రభుత్వం, పౌరుల సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం: కలెక్టర్ శశాంక
రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా వాకథాన్

సృజనక్రాంతి/రంగారెడ్డి : అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా ఈ రోజు మహేశ్వరం జోన్ పరిధిలోని తుక్కుగూడలో రాచకొండ పోలీస్ కమిషనరేట్, మహేశ్వరం డీసీపీ మరియు ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు, సీనియర్ సిటిజన్స్, మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ ఆధ్వర్యంలో నిషేధిత మత్తుపదార్థాలు మరియు మానవ అక్రమరవాణా వ్యతిరేక వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఐఏఎస్ గారితో పాటు కమిషనర్ తరుణ్ జోషి , ఇతర అధికారులు మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక గారు మాట్లాడుతూ, నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో కూడా రాచకొండ కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో "మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్–రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి నరేందర్ గౌడ్ ఇతర అధికారులు మరియు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

డివైడర్లకు హెచ్చరికల బోర్డు,స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

సృజనక్రాంతి/ వలిగొండ: వలిగొండ తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్ కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు,స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి వరకు నిర్మించిన డబల్ రోడ్డు నిర్మాణం లో భాగంగా వలిగొండ అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ ముగింపులో ఎలాంటి హెచ్చరికల బోర్డు మరియు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇటీవల ఒక టాటా ఏసీ బండి డివైడర్ పైకి ఎక్కిన పరిస్థితి ఉందన్నారు పాఠశాల ఉండటంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని స్పీడ్ గా వచ్చే వాహనాల వల్ల ప్రమాదం ఉందని వెంటనే రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్, మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డివైడర్ ముగింపులో హెచ్చరిక బోర్డును మరియు పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటి

సృజనక్రాంతి/మేడ్చల్–మల్కాజిగిరి : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాద కపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, అల్వాల్‌లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించినా ఆ స్థలం వాళ్లకు అందజేయలేదని, మల్కాజిగిరి డివిజవిన్‌లో ఎంఎంటీఎస్ రెండో ఫేస్‌లో చేపట్టిన పనుల్లో ఇండ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటి వరకు ఇవ్వలేదని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్‌లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వాజ్‌పాయి నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కాలేజీల సమస్యలు పరిష్కరించాలని, స్మశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని, నూతనంగా నిర్మించబోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సంబంధించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని, మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఇలా అనేకమైన అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. కలెక్టర్ గౌతమ్ కూడా సానుకూలంగా స్పందించి వీలైన తొందర్లోనే సమస్యలన్నీ పరిష్కారం కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జేఏసీ వెంకన్న, బద్దం పరుశురాం, జీ.కే హనుమంతరావు, అరుణ్ రావు, కరమ్ చంద్, డోలి రమేష్, పరమేష్, మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్దన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ, తినకరన్, మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత తీర్చాలి : ఐద్వా

సృజన/క్రాంతి నల్లగొండ టౌన్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సర్వే నిర్వహించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ.. ఈ హాస్పిటల్లో ఇన్ పేషెంట్ సౌకర్యం కల్పించి సాధారణ ప్రసవాలు కల్పించాలని కోరారు. స్టాఫ్ కొరత తీర్చాలని, 15 వార్డుల నుంచి పేషెంట్లు ఇక్కడికి వస్తారని, ఇప్పుడు మందులు సరిపోతున్నాయని, సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ.. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, ఎంతో మంది గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, ఇక్కడే డెలివరీ సౌకర్యం కల్పించాలని ప్రెగ్నెన్సీ మహిళలు కోరుతున్నారని, దూరభారం తగ్గుతదని భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంకా కొంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ, హాస్పిటల్ మెయిన్ గేటు ముందు వర్షం వచ్చినప్పుడు మొత్తం నీళ్లు లోపలికి రావడం వల్ల పేషెంట్లకి చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఈ కొరత తీర్చాలని హాస్పిటల్ సిబ్బంది తమకు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య, ఎల్లమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న అభినందన సభ
విజయవంతం చేయండి
జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బెజ్జం సాయి

సృజన క్రాంతి/మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఏ ఆర్ సి గార్డెన్స్ లో జూలై ఒకటో తారీఖున నిర్వహించే తీన్మార్ మల్లన్న అభినందన సభలో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయి కోరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించడంకోసం అనుదినం కష్టపడ్డ కార్యకర్తలు పట్టబద్రులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,టైగర్ తమ్మడబోయిన అర్జున్, మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌస్ తదితరులు ఉన్నారు.

అభ్యాస్ విద్యా సంస్థల ఛైర్మన్ కు సన్మానం

సృజన క్రాంతి/మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ కృష్ణ కాలనీ అభ్యాస్ స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి గా రు గత 5 సంవత్సరాలుగ వేములపల్లి గ్రామం సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి కుమారుడు జిల్లా యశ్వంత్ అభ్యాస పాఠశాలలో ఉచిత విద్యా చేపుతూ 10 వ తరగతిలో హాస్టల్ వసతి కల్పించి ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఉచిత విద్యా హాస్టల్ కల్పించి చదువు చెప్పి ఉనత మార్కులకు సహకరించినందువలన సిపిఐ పార్టీ అధ్వర్యం లో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు , మిర్యాలగూడెం మండల కార్యదర్శి ఎం డీ సయ్యద్ , వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి , దామరచర్ల మండల కార్యదర్శి లింగనాయక్ , దళిత హక్కుల పోరాట సమితి మిర్యాలగూడ కన్వీనర్ వలంపట్ల వెంకన్న ,బోస్క పరమేశం తధితర్లు పాల్గొనారు.

నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి
దీక్ష విరమించేది లేదు : ఓయూ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ దీక్షకు పలువురు నాయకుల సంఘీభావం

సృజన క్రాంతి/ తార్నాక: నిరుద్యోగులు డిమాండ్లను నెరవేర్చాలని ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల పక్షాన నిరుద్యోగ జేఏసీ చైర్మన్, ఓయూ జే ఏ సి నాయకులు మోతిలాల్ అమరణ నిరాహార దీక్షకు దిగారు. మోతిలాల్ ఆరోగ్య పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉండటంతో మంగళవారం రోజు గాంధీ హాస్పిటల్ లో చేర్చారు. చికిత్స పొందుతూ హాస్పిటల్లో దీక్ష చేస్తున్నారు. మోతిలాల్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వంలో నిరుద్యోగులు మోసపోతూనే ఉన్నారని గత ప్రభుత్వాన్ని దింపి కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు పట్టం కట్టారని, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ కూడా నిరుద్యోగులకు మోసం చేస్తూనే ఉందని వారన్నారు. నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో దీక్ష విరమించేది లేదన్నారు.

దీక్షకు పూర్తి మద్దతు..

నిరుద్యోగుల డిమాండ్లను,కోర్కెలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రముఖ కోచింగ్ సెంటర్ డెరైక్టర్ అశోక్ సార్, సామాజిక కార్యకర్త బక్కా జడ్సన్,ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. వారు నిరుద్యోగుల,విద్యార్థుల పక్షాన ఆమరణ నిరహార దీక్ష వద్దకు చేరి,మోతిలాల్ ను పరామర్శించి దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రూపు1 ఉద్యోగ నోటిఫికేషన్‌లో 1: 10 ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయాలని, జి.వో 46 ను రద్దు చేసి కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, అలాగే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్లో ఉద్యోగాలను పకడ్బందీగా నింపాలని వారన్నారు.

మిర్యాలగూడ ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద అగ్ని ప్రమాదం

సృజన క్రాంతి/మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని సాగర్ రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగింది.. మంటలు బాగా పడడంతో స్థానికులు అందోళన చెందారు. సమయానికి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడంతో జనం ఊపిరి పీల్చుతున్నారు.